## మట్టిని అక్రమంగా తరలిస్తున్న వాహనాలు సీజ్

**నవాబుపేట డిసెంబర్ 26,ప్రభాతవార్త :** అక్రమంగా మట్టి తరలిస్తున్న విషయంలో అధికారులు పటిష్ట మైన నిఘా ఏర్పాటు చేసినా కొందరు.అక్రమంగా మట్టి తరలింపుపై స్పందించకుండా మట్టిని తరలించడం కోనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో గురువారం మండల పరిధిలోని చిట్టిగిద్దలో అక్రమంగా మట్టిని తవ్వితరలిస్తున్న సమాచారం తెలుసుకున్న ఎస్ఐ అరుణ్‌కుమార్ సిబ్బందితో తవ్వకాలు జరు పున్న చిట్టిగిద్ద గ్రామానికీ చేరుకుని ఒక జేసీబీ, ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు సంబంధిత రెవెన్యూ అధికారులకు సమాచారం అంధించారు. తదుపరి చర్యలు సంధిత అధికారులు తీపుకోనున్నారు.



పోలీసులు సీజ్ చేసిన వాహనాలు ఇవే



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

## వేం నరేందర్‌రెడ్డిని కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 26, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌రెడ్డిని టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మరి కొందరు నాయకులు ఆయన నివాసంకు వెళ్లి కలిసి అభినందనలు తెలియజేశారు.

గురువారం ఉదయం మేడ్చల్ జిల్లా నుంచి టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పరమేశ్వర్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డిలు వెళ్లి మర్యాద పూర్వకంగ వెళ్లి పుట్టిన రోజు సందర్భంగ కలిసి సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు.



సిఎం ప్రధాన సలహాదారులు వేం నరేందర్‌ని కలిసి అభినందనలు తెలిపిన వజ్రేశ్‌యాదవ్, నాయకులు పరమేశ్వర్‌రెడ్డి, భూపతిరెడ్డి

# బిజెపి సంస్థాగత ఎన్నికలు షురూ..

## కొనసాగుతున్న బూత్ కమిటీల ఏర్పాటు ప్రక్రియ

## త్వరలోనే మండల, మున్సిపాల్టీ అధ్యక్ష పదవులకు ఎన్నికలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 26, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాలో బిజెపి సంస్థాగత ఎన్నికలు బూత్ స్థాయి నుంచి ప్రారంభమైనాయి. మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి నాయకులు అందరు కూడ బిజెపి సంస్థాగత ఎన్నికల్లో పాల్గొంటూ సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ స్థాయి కమిటీలను ముందుగా పూర్తి చేస్తున్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో, వివిధ మున్సిపాల్టీల్లోనూ బిజెపి సంస్థాగత ఎన్నికలను బూత్ స్థాయిలో ముందుగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల్లోని వార్డుల్లో బూత్ స్థాయి కమిటీల నిర్వాహనకు ఇన్‌చార్జిలుగ నియమితులై బూత్‌స్థాయి ఎన్నికలు త్వరలోనే పూర్తి చేయటానికి శ్రీకారం చుట్టినట్లు పార్టీ నాయకుల తీరును బట్టి తెలుస్తుంది. ఇక గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీల, మున్సిపల్ వార్డుల్లోనూ బూత్‌స్థాయి కమిటీల అధ్యక్షుల ఎన్నికల పూర్తి తరువాత మండల స్థాయిలో మండలాలకు బిజెపి కమిటీలకు అధ్యక్షులను, మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులను ఆయా బూత్ స్థాయి కమిటీల అధ్యక్షులు ప్రతిపాదనలు చేస్తూ పార్టీ అధ్యక్షులను ఎన్నుకోనున్నారు. ఇప్పటి నుంచే బిజెపి మండల అధ్యక్షులను, మున్సిపాల్టీలకు అధ్యక్షులను ఎవరిని ఎన్నుకుంటే (నియమిస్తే) బాగుంటుందని పార్టీ సీనియర్ నాయకులు ప్రయత్నాలు, సన్నాహాలు చేస్తున్నట్లు పార్టీ నాయకుల తీరును బట్టి స్పష్టం అవుతుంది. బిజెపిని మరింత బలోపేతం చేయటానికి బూత్ స్థాయి అధ్యక్షులు, మండల, మున్సిపాల్టీల అధ్యక్షులు కీలకం కానున్నందున పార్టీ నాయకులను పనిచేసే వారికి,పార్టీ కార్యక్రమాలకు సమయం కేటాయించే వారిని గుర్తించి ఎన్నుకోవాలన్న ఆలోచనలో పార్టీ సీనియర్ శ్రేణులు యోచిస్తున్నారు. మండలాల, మున్సిపాల్టీల ఎన్నికల తరువాతనే జిల్లా బిజెపి కమిటీ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉన్నట్లు, ఆ తరువాతనే రాష్ట్ర కమిటీ అధ్యక్ష నియా మకం జరిగే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నాయకుల నుంచి సమాచారం. కేంద్రంలో బిజెపి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉండటం, తెలంగాణ రాష్ట్రంలోనూ ఇద్దరు కేంద్ర మంత్రులు, పలువురు బిజెపి ఎంపిలు, పలువురు బిజెపి ఎమ్మెల్యేలు ఉం డటంతో పార్టీని మరింత బలో పేతం చేయటానికి జాతీ య స్థాయి నుంచి పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయాలని కసరత్తులు చేప ట్టాలని సూచ నలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. ఇక మండలాల కమిటీల అధ్య క్షులను, మున్సిపాల్టీల్లోనూ చాలా వరకు అధ్యక్షులను కొత్త వారిని నియమిం చే అవకాశాలు ఎక్కువగానే వినిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకవెళ్లటానికి పార్టీ కోసం కష్టపడే నాయకులను, పార్టీకి కార్యక్రమాలకు సమయం కేటాయించే నాయకులకు అవకాశాలు ఇవ్వాలని పార్టీ కార్యకర్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

అదే విధంగ పార్టీ సీనియర్లకు కూడ బిజెపిని మరింత పటిష్టం చేసే వారికే ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు బిజెపి సంస్థాగత ఎన్నికలకు రంగం సిద్దమై బూత్‌స్థాయి నుంచి కమిటీల అధ్యక్షులను ఎన్నుకునే ప్రక్రియ ఆరంభమైందని చెప్పవచ్చు. ఇప్పటికే అధ్యక్ష పదవులను ఆశిస్తున్న నాయకులు పార్టీ సీనియర్లను కలుస్తున్నట్లు పార్టీ నాయకుల్లో చర్చలు జరుగుతున్నాయి.



సమీకృత భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న తిరుపతిరెడ్డి

## మండల సమీకృత భవన నిర్మాణానికి శంకుస్థాపన

**దుద్యాల,డిసెంబర్ 26, ప్రభాతవార్త:** దుద్యాల మండల కేంద్రంలో సమీకృత మండల కార్యాలయ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. దుద్యాల మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రక్కన గల 1ఎకరా. 20గుంటల విస్తీర్ణంలో మండల సమీకృత భవనమును 8 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, దుద్యాల మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, సమీకృత మండల కార్యాలయాన్ని త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో కిషన్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నందారం ప్రశాంత్, అవుటి శేఖర్, మేర్గు వెంకటయ్య, సిసి వెంకటయ్య, నర్సింలు గౌడ్, శ్రీశైలం గౌడ్, ఖాజ, శ్రీనివాస్ రెడ్డి, సీతా రాం, వేణు గోపాల్, పులిందర్ రెడ్డి, పోల్కంపల్లి కృష్ణ, సత్యనారాయణ, రవి నాయక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న కలెక్టర్

## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**దుద్యాల,డిసెంబర్ 26, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలో గురువారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. హకీంపేటలో 78 లక్షల వ్యయంతో సమీకృత పాఠశాల, జూనియర్ కాలేజ్, ఐటీఐ కు సంబంధించిన భూమికి ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 7 కోట్ల సిఎస్ఆర్ నిధులతో నిర్మించ న్నున్న ఉన్నత పాఠశాల, కళాశాల భవనానికి శంకుస్థాపన చేశారు. హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. హకీంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ప్రతిక్ జైన్, తిరుపతి రెడ్డితో కలిసి ప్రారంభించారు. హకింపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా వందన రాజన్ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు అత్యధిక నిధులను కేటాయించడం జరుగుతుందన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య, వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో నూతనంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్య, మౌలిక సదుపాయాలపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సిహెచ్ రవీంద్ర నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, సిఎస్ఆర్ ప్రతినిధి మదన్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు గౌడ్, పులిందర్ రెడ్డి, సంజీవ రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భావ ఉత్సవాలు



సీపీఐ జెండాను ఎగుర వేస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్



సందర్భంగ సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్,పాల్గొన్న పార్టీ నాయకులు

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిష్టు పార్టీ(సిపిఐ) ఏర్పాటు చేసి 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం తాండూరులో పార్టీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు, జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమ సమాజం కోసం సిపిఐ చేసిన పోరాటాలు విప్లవాల చరిత్రలో నిలిచాయని అభివర్ణించారు. నాయకులు, కార్యకర్తలు చేసిన విరోచిత పోరాటాలు, త్యాగాలు మానవతవిలువలున్న ఈ దేశ ప్రజలందరు గుర్తించి పార్టీని గౌరవించాలని ఆమె పిలుపునిచ్చారు. తాండూరులో కూడ ఎన్నో సమస్యలపై నిరంతరం పోరాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు దగ్గరుండి జరిపించామని తెలిపారు. విద్యారంగ అభివృద్ధి కోసం, విద్యార్థులకు మంచి చదువులు అందించేందుకు అంకిత భావంతో కృషి చేశామని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా, పేద మురికి వాడలు, డ్వాక్రా మహిళల కోసం చైతన్యవంతం చేస్తూ వారికి అందుబాటులో ఉండి ఉద్యమాలు చేశామని ఆమె గుర్తు చేశారు.జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, మునీర్ అహ్మద్, నాయకులు విజయ్, నర్సింలు, రాజేందర్, రాములు, పుష్ప, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**వికారాబాద్‌లో..**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి నేటికి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా గురువారం జిల్లాలోని వికారాబాద్ పట్టణంలో, ఎన్టీఆర్ చౌరస్తాలో, వికారాబాద్ మండల కార్యదర్శి అనంతయ్య అధ్యక్షతన, తాండూర్ పట్టణంలో మండల కార్యదర్శి దస్తప్ప అధ్యక్షతన, అంబేద్కర్ విగ్రహం వద్ద, సిపిఐ పార్టీ జెండాను సిపిఐ వికారాబాద్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ ఎగురవేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించింది సిపిఐ. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాల్ రెడ్డి, పీర్ మొహమ్మద్, వెంకటయ్య, అబ్దుల్లా, పార్టీ నాయ కులు యేసు రత్నం, నర్సింలు, ఖాదర్, విమలమ్మ, సంతోష, జగదాంబ, జిల్లా కార్యవర్గ సభ్యులు, రవీందర్, మునీర్ అహ్మద్, పార్టీ నాయకులు విజయ్, నర్సింలు, రాజేందర్, రాములు, పుష్ప పాల్గొన్నారు.

**ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగా ముందుకు...**

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), డిసెంబరు 26, ప్రభాతవార్త**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయి శతాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు, ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యంగ సిపిఐ పార్టీ ముందుకు వెళుతున్నట్లు మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సిపిఐ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని పార్టీ జెండాలను ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగ పలు చోట్ల సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. శామీర్‌పేట, మేడిపల్లి భగత్‌సింగ్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండాలను డిజి సాయిలుగౌడ్ ఆవిష్కరించి పాల్గొన్నారు. సిపిఐ పార్టీకి (డిసెంబరు 26) వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగ సిపిఐ నాయకులు డిజి సాయిలుగౌడ్‌ను, నిమ్మల నర్సింహ్మను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ వర్గదోపిడి, కులవివక్షతలకు, వెట్టిచాకిరిలకు, అన్యాయాలకు వ్యతిరేకంగ పోరాటాలను సిపిఐ నేర్పిందని అన్నారు.జిల్లా సిపిఐ సభ్యురాలు జి.లక్ష్మి, జిల్లా రైతు సంఘం కార్యదర్శి నిమ్మల నర్సింహ్మ, శామీర్‌పేట మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, నాయకులు బాల్‌రాజ్, మహేశ్వరి, ప్రమీల, జ్యోతి, మాధవి, మహాలక్ష్మి, నీలిమ, నర్సమ్మ, బాలు, నీలబాలు కృష్ణ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

**శామీర్‌పేటలో సిపిఐ జెండా ఆవిష్కరణ..కార్యదర్శి**

మండల కేంద్రమైన శామీర్‌పేట గ్రామంలో సిపిఐ జెండాను జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ఆవిష్కరించారు. గురువారం ఉదయం జాతీయ పార్టీ సిపిఐ పిలుపు మేరకు సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి సందర్భంగ సిపిఐ సీనియర్ నాయకులు గొలుసుల రామారం మల్లయ్యను సన్మానించి అభినందించారు. శామీర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి డిజి నరేంద్రప్రసాద్, డిజి నాగరాణి, నవీన, సృష్టి పలువురు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు నిర్వహించి ఎర్రజెండాను పాడుకుందాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** ప్రజా పోరాటాలు నిర్వహించి ఎర్రజెండాను కాపాడుకుందామని విప్లవ పోరాటాల ద్వారా ఎర్రజెండాను పాడుకుందాం.. దోపిడి రాజ్యాన్ని అంతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. సిపిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కేంద్రమైన శంషాబాద్, షాబాద్, మహేశ్వరం మండలాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వివిధ ప్రాంతాలలో సిపిఐ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, ఉద్యమాలపై వివరించారు. ప్రజలకు విద్య, వైద్యం వంటి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే పెట్టుబడి దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. తెలంగాణ మలిదశ, తొలిదశ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర క్రియాశీలమైనదని ఆయన గుర్తుచేశారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, మహేశ్వరం మండల కార్యదర్శి యాదయ్య, దత్తునాయక్, శంషాబాద్ మండల కార్యదర్శి గిరి, నందిగామ మండల కార్యదర్శి జంగయ్య, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, రఘురాం, మధు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### -కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



కొడంగల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్దాపన చేస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

**కొడంగల్,డిసెంబర్ 26ప్రభాతవార్త** కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది పరుస్తు రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.గురువారం కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,హస్నాబాద్,దుదా ్యల,హకీంపేట్ తదితర ప్రాంతాల్లో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతిక్‌జైన్,ఐజీ సత్యనారాయణ,ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి వివిధ అభివృద్ది పనులకు శంకుస్దాపనలు చేశారు.ఈ సందర్బంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరీ చేస్తున్నారని గుర్తు చేశారు.విద్య పరంగా వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల,మెడికల్,వెటర్నరీ,నర్సింగ్ కళాశాలలతో పాటు ఐటీఐ,మహిళా డీగ్రీ,ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరీ చేశారని చెప్పారు. అంతేగాక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్దులకు ప్రతిరోజు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం జరుగుతుందన్నారు.మరోపక్క ఇంటీగ్రేటెడ్ గురుకుల పాఠశాలల ఏర్పాటుతో పాటు పాఠశాలల నూతన భవనాలు,అదనపు తరగతి గదుల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్,తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్,కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి,కొడంగల్ కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి,వికారాబాద్, నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ సంస్ద చైర్మెన్‌లు రాజేష్‌రెడ్డి,వార్ల విజయ్ కుమార్,కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ అంబయ్యగౌడ్,మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్తలతో పాటు కాంగ్రెస్ నాయకులు కొడంగల్ నయ్యూం,ఆనంద్‌రెడ్డి, ఆసీఫ్‌ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,టీ.భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం



పోలీస్ స్టేషన్ ప్రారంభిస్తున్న గురునాథ్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు

**దుద్యాల,డిసెంబర్ 26, ప్రభాతవార్త:** దుద్యాల మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్చార్జి తిరుపతిరెడ్డి లతో కలిసి ప్రారంభించారు. దుద్యాల్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా సి.హెచ్ భరత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గ్రామంలోని పల్లె దవాఖానాను తాత్కాలిక భవనంగా పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి బొంరాస్ పేట్ మండల పోలీస్ స్టేషన్ దుద్యాలకు సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉండటం నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో బాధితులు, ఫిర్యాదుదారులకు ఇబ్బందిగా ఉండేది. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో మండల ప్రజలకు, ఫిర్యాదుదారులకు, బాధితులకు సౌకర్యంగా మారింది. పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మల్టీజోన్ ఐజి-2 సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో కిషన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు అవుటి శేఖర్, మేర్గు వెంకటయ్య, నరసింహులు గౌడ్, నరసింహులు నాయుడు, ఖాజ, పోల్కంపల్లి కృష్ణయ్య, శ్రీశైలం గౌడ్, పులిందర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్‌స్టేషన్ నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**కొడంగల్ రూరల్,డిసెంబర్ 26, ప్రభాతవార్త:** ఏండ్లుగా పాత పోలీస్‌స్టేషన్ భవనంలో కొనసాగుతున్న కొడంగల్ పోలీస్ స్టేషన్ కు నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్కే.గుల్షన్ అన్నారు. పోలీసుస్టేషన్ భవనాన్ని అత్యధునిక మోడల్ పోలీస్‌స్టేషన్‌గా మార్చి భవనంలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గది, ఫిర్యాదుల కోసం వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా సౌకర్యాల ఏర్పాటు, కౌన్సెలింగ్ రూమ్‌లు, టాయిలెట్లు, తాగునీటి సౌకర్యం, మీటింగ్ హాల్స్, మెన్ బ్యారెక్, బందోబస్తు కోసం వచ్చే పోలీసు సిబ్బందికి గదులు, పోలీసు సిబ్బందికి అప్‌గ్రెడ్ కోసం ట్రైనింగ్ హల్స్,అధికారులకు విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేయాలన్నారు.

# మహేశ్వరంకు ఫోర్త్‌సిటీ రావడం తలమానికం

## ప్రభుత్వ భూముల ఆక్రమాలపై ఉక్కుపాదం

## భూ నిర్వాసితులకు ఆమోదయోగ్యంగానే నష్టపరిహారం

## మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కెఎల్ఆర్

**మహేశ్వరం, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వివిధ రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుకు నడిపించడానికి తన శాయశక్తుల కృషిచేస్తున్నానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి(కెఎల్ఆర్) స్పష్టం చేశారు. గురువారం తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రింట్ మీడియా ప్రతినిధులతో ఆయన ముఖాముఖీగా నియోజకవర్గంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, రాష్ట్ర ప్రభుతత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన విలేకర్లతో మాట్లాడారు. తాను నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహాయసహకారాలతో జిల్లాలో అనేక కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లాను దేశ,విదేశాల్లోనే కాకుండా ప్రపంచస్థాయిలో ఒక మహానగరంగా తీర్చిదిద్దడానికి చకచక ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పనులను వేగవంతం చేసిందని ఆయన గుర్తుచేశారు. మహేశ్వరంలో ఫోర్త్ సిటీ నిర్మాణానికి కావాల్సిన సాంకేతిక నిపుణుల విభాగంతో పాటు భూసేకరణ పనులను ప్రభుత్వ పరంగా కొనసాగుతున్నాయని, తనకు కూడా భూసేకరణలో భాగంగా ఫోర్త్ సిటీ ప్రధానరోడ్డు వంటి పనులను కూడా జిల్లా అధికార యంత్రాంగంతో పాటు తాను కూడా తమవంతు సహాయసహకారాలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా రోడ్డు నిర్మాణంలో భూమిని కోల్పోయే రైతులకు తగిన నష్టపరిహారం కూడా అందరికీ అమోదయోగ్యంగా ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచర మంత్రి వర్గం సుదీర్ఘంగా చర్చిస్తుందని తెలిపారు. ఇక అందరి రైతులకు త్వరలో మంచి ఫ్యాకేజీ రూపంలో పరిహారం అందుతుందని ఆయన వెల్లడించారు. గత 20 సంవత్సరాలుగా తెలంగాణ పారిశ్రామిక వాడ క్యాబ్‌సిటీ (టీజీఐఐసీ) తుక్కుగూడ, రావిర్యాల, ఇమాంగూడ, జన్నాయిగూడ తదితర ప్రాంతాల్లో వివాదంలో ఉన్న రైతుల భూములకు కూడా తగిన ఫ్యాకేజీతో కూడా పరిహారం చెల్లించడం జరిగిందన్నారు. తనకు ఫోర్త్‌సిటీ బాధ్యతలు అప్పగిస్తూ...ప్రత్యేక హోదాతో కూడిన ఒక పదవిని ఇస్తారని చేస్తున్న ప్రచారం కూడా కేవలం దుష్ప్రచారమన్నారు. తనకు ముఖ్యమంత్రి అప్పగించే బాధ్యతను మాత్రమే నిర్వహిస్తున్నానని కెఎల్ఆర్ తెలిపారు. మహేశ్వనం నియోజకవర్గంలో సీలింగ్, ప్రభుత్వ భూములు భారీగా అన్యాక్రాంతమైయ్యాయని, ఈ భూములపై సమగ్ర నివేధిక కోసం నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున అసైండ్ కమిటీని నియమించామని, అన్ని గ్రామాల్లో ఈ భూములపై సమగ్ర దర్యాప్తు చేసి తనకు నివేధిక ఇవ్వాలని, ప్రతి మండలానికి ఆరునుంచి ఎనిమిది మంది సభ్యులను వేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ సభ్యులు జనవరి మొదటి వారంలో కందుకూర్, మహేశ్వరం, తుక్కుగూడ, బాలాపూర్, బడంగ్‌పేట, మీర్పేట్, జల్‌పల్లి, ఆర్కేపురం, జిల్లెల గూడ ప్రాంతాల్లో ఈ భూములపై సర్వే చేస్తారని తెలిపారు. ఈ భూముల్లో ఆక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయి అట్టి భూములను పేదలకు, ప్రభుత్వానికి ఉపయోగపడే విధంగా చూస్తామన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కెఎల్ఆర్


అయ్యప్ప దేవాలయంలో పూజలు చేస్తున్న శ్యామ్ సుందర్‌రెడ్డి

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

**నందిగామ డిసెంబర్ 26 ప్రభాత వార్త** అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం తన పూర్వజన్మ సుకృతమని కాంగ్రెస్ నేత, ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. గురువారం నందిగామలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద్ వితరణ చేశారు. ఈ సందర్భంగా మామిడి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణ, కృపా, కటాక్షంతో ప్రజలందరికీ మంచి జరగాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అంతకుముందు గురు స్వాములు అన్నప్రసాద ప్రభు శ్యాంసుందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి దేపల్లె అశోక్ గౌడ్, దేపల్లె కుమార్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్, హరిజీవన్, బి జంగయ్య గౌడ్, సి కృష్ణగౌడ్, శ్రీకాంత్ గౌడ్, బి లింగం గౌడ్, తుమ్మల.నర్సింగ్ యాదవ్, నిరంజన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పేదలకు న్యాయం సీపీఐతోనే సాధ్యం

### జిల్లా కార్యవర్గ సభ్యులు : బుద్ధు


జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతున్నా బుద్దుల జంగయ్య

**కొందుర్గు డిసెంబర్ 26.ప్రభాతవార్త :** దేశములోగాని. రాష్ట్రం లో గాని నిరుపేదలకు ఏ సమస్య వచ్చిన సీపీఐ పార్టీతోనే పారిష్కరము అవుతుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధుల జంగయ్య అన్నారు. గురువారం నాడు కొందుర్గు బస్టాండ్ ఆవరణలో భారత గడ్డపై సీపీఐ పార్టీ పుట్టి 100 సంవత్సరా లు అయినా సందర్భంగా మండల కార్యదర్శి బాగాళ్ల నర్సింహా ఆధ్వర్యంలో ఎరుపాటు చేసిన జెండాను అయన ముఖ్యఅతిథిగా హాజరై ఎర్ర జెండాను ఎగురావేశారు. అనంతరం అయన మాట్లాడు తూ 1925, డిసెంబర్ 26 న కనుపూర్ లో సిపిఐ ఆవిర్భావించిందని అన్నారు. నాటిన నుండి పెదప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలీలకు వావ్యసాయ భూములు కావాలన్న సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి సాధించిన ఘనత ఈ పార్టీకే దక్కిందాన్నారు. ఇలాంటి పార్టీలో పనిచెయ్యటం కార్యకర్తల అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు యామిని, బండెమ్మ, సువర్ణ, సురేష్, యాదయ్య, దాసు, రాములు, చిలుకమ్మ లు పాలుగోన్నారు.

## యువకుడు అదృశ్యం

**మాడ్గుల, డిసెంబర్ 26 ప్రభాతవార్త :** యువకుడు అదృశ్యమైన సంఘటనలో పోలీసులు కేసు నమోదు చేశారు. మాడ్గుల సిఐ జగదీష్ తెలిపిన వివరాల మేరకు.. మాడుగుల మండలం దొడ్ల పహాడ్ కి చెందన ఏదుల పెంటయ్య కుమారుడు వెంకటేష్ పనిచేయకుండా ఉండడంతో తండ్రి కొడుకుల మధ్య తరచుగా గొడవలు జరుగు తుండేవి. అదేవిధంగా నవంబర్ 15న కొడుకు పనికి పోకపోవడంతో తండ్రి కొడుకుల మధ్య మరోసారి ఒక్కసారి గొడవ జరిగింది దీంతో తండ్రి మరోసారి పనిచేయకుంటే బతికేదెలా అని మందలించాడు. వెంకటేష్ వెంటనే ఇంటి నుండి వెళ్లిపోయాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేయగా ఫోన్ స్విచాఫ్ వచ్చిందని తెలిపారు. చుట్టాల దగ్గర ఎక్కడో ఉన్నాడని అనుకొని ఫోన్లు చేయగా ఉన్నట్లు సమాచారం లేకపోవడంతో గురువారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ జగదీష్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గణేష్ గుప్తా


గణపతి హోమం, అయ్యప్ప స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్. డిసెంబర్ 26, ప్రభాతవార్త** శంషాబాద్ మున్సిపాలిటీ అయ్యప్ప ఆలయంలో గురువారం ఏర్పాటు చేసిన గణపతి హోమం లో అయ్యప్ప పడిపూజ మహోత్స వంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ గణపతి హోమం, అయ్యప్ప స్వామి వారి కి అభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లనిచూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చేర్మెన్ బండి గోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. కౌన్సిలర్ అజయ్. తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ఇద్దరు నిందితులకు రిమాండ్

**మునిపల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** చోరీ కేసులో ఇద్దరు నిందితు లను అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు కొండాపూర్ సిఐ డి వెంకటేష్ తెలిపారు. సిఐ కథనం ప్రకారం... ఈ నెల 16న హైదరాబాద్ నుంచి కర్ణాటకలోని బస్వకళ్యాణ్‌కు అబ్దుల్ వాజిద్ స్నేహితులతో కలిసి కారు లో వెళుతూ మర్గమధ్యలో మునిపల్లి మండల పరిధిలోని తాజ్ రెస్టారెంట్‌లో భోజనం చేసేందుకు ఆగారు. కారులోఉన్న రూ.10 లక్షలను గుర్తు తెలియని వ్యక్తులు తస్కరించి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని అబ్దులఖవాజిద్ మునిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు కొండా పూర్ సిఐడి వెంకటేష్, మునిపల్లి ఎస్ఐ ఎం రాజేష్‌నాయక్ వారి సిబ్బందితో సిసి కెమెరా పుటేజ్‌లను పరిశీలించి హైదరాబాద్ ఓల్డ్‌సిటికి చెందిన మహ్మద్ అలీ ఖురేషి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహీంఖాన్ అలియాస్ ఆదిల్‌లు రూ.10 లక్షల దొంగిలించినట్లు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకుని నగదును స్వాధీనం చేసుకుని గురువారం రిమాండ్‌కు తరలించారు. కేసును చాకచక్యంగా చేధించిన కొండాపూర్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ హనీఫ్, పాండు, సునీల్‌లను డిఎస్పి సత్తయ్యగౌడ్ అభినందించారు.



## క్రిస్‌మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త**

క్రిస్‌మస్ పర్వ దినాన్ని పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లు విచ్చేసి క్రిస్‌మస్ సందర్భంగ కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం రాత్రి శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లోని చర్చిలో పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో క్రిస్‌మస్ వేడుకలు జరిగాయి. మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు పాల్గొని పవిత్ర క్రిస్‌మస్ పండుగ సందర్భంగ కేక్‌ను కట్ చేసి క్రైస్తవ సోదర,సోదరీమణులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. క్రిస్‌మస్ పండుగ సందర్భంగ చర్చిలో ఫాస్టర్స్ యేసు ప్రభువు ప్రార్థనలు చేసి ఆశీస్సులను అందజేశారు. క్రిస్‌మస్ పండుగ సందర్భంగ చర్చిల్లో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మరెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సుతారిగూడెం దుర్గయ్య, పలువురు ఫాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు, శివాలయంలో

## ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ


ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో శ్రీఅయ్యప్పస్వామి పడి పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 26, ప్రభాతవార్త**

ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు, శివాలయంలో శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగగా ఘనంగ జరిగింది. బుధవారం రాత్రి మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలోని శ్రీవిష్ణు,శివాలయంలో శ్రీఅయ్యప్పస్వామి సన్నిదానంలో కన్నె స్వాములు టేకుల మధుసూదన్‌రెడ్డి, టేకుల హరివర్ధన్‌రెడ్డి కన్నె స్వాములు పడిపూజను పూజారి చంద్రమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీఅయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పస్వామి పూజ సందర్భంగ ఆలయంలో భక్తి గీతాలు.భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్పస్వామి మాలధారస్వాములు, భక్తులు, శ్రీరామభజన బృందం భక్తులు, పలువురు పాల్గొన్నారు. ఆ తరువాత అల్పాహారంను స్వీకరించారు.

## అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాపై చర్యలు తీసుకోండి

### కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్



**కేశంపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అమిత్ షా పార్లమెంటులో అంబేద్కర్ ను అవమానపరిచే వ్యాఖ్యలు చేసిన కారణంగా గురువారం కేశంపేట కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగిళ్ల భాస్కర్ ఆధ్వర్యంలో కేశంపేట మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. అనంతరం ఏఎస్ఐ నర్సింలుకు అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమీషాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గూడ వీరేశం, బ్లాకు కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, ఎస్టి సెల్ అధ్యక్షుడు రూప్ల నాయక్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, తుమ్మల గోపాల్ ముదిరాజ,నాయకులుకరుణాకర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,తైద పర్వతాలు,భీమయ్య, సురేష్,రాజేందర్ రెడ్డి,పవన్ కుమార్ రెడ్డి, ,కృష్ణ, కిష్టయ్య, రాజేందర్,అంజయ్య,సాయిలు,రాజు,మల్లేష్,మధుకర్, చంద్రశేఖర్,రాజేష్,శివ, శ్రీకాంత్, శ్రీశైలం, శంకర్, హరీష్ రెడ్డి రామచంద్రి,చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేశంపేటలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటన

**కేశంపేట డిసెంబర్ 26 ప్రభాతవార్త** నేడు కేశంపేట మండలంలో వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొననున్నట్లు కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఏ క్లాస్ కం పేటలో నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొంటారు, 11గంటలకు, కొత్తపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు గదులకు భూమి పూజ చేస్తారు. అనంతరం కేశంపేట మండల కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు, వేముల్ నర్వ గ్రామ పరిధిలోని లంబయ్యగుట్ట జాతరలో పాల్గొంటారని కాబట్టి మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల అధ్యక్షుడు గూడ వీరేశం తెలిపారు.

## పాత బ్రాహ్మణపల్లిలో అంబరానంటిన క్రిస్మస్ సంబరాలు



**మాడ్గుల, డిసెంబరు 25,ప్రభాతవార్త :** క్రీస్తు జననం సర్వలోకానికి పర్వదినం డిసెంబర్ 25 క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా మాడ్గుల మండలం లోని పాత బ్రాహ్మణపల్లిలోని అగ్నిజ్వాల మినిస్ట్రీస్ వారు నిర్వహించిన కార్యక్రమం ఆటపాటలతో సందడిగా క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకున్నారు పాస్టర్ జోఫీ బ్రదర్ క్రీస్తుశక పురుషుడని క్రీస్తు మార్గాలు ప్రతి ఒక్కరూ అనుసరిస్తే పగ ద్వేషాలు ఉండవు అని క్రీస్తు మార్గం ప్రేమ మార్గమని ప్రేమతోనే ప్రజలందరినీ చూడాలని స్ఫూర్తిదాయకమైన మంచి సందేశాన్ని అందించారు ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ కూడా జరిగింది అందరూ సంతోషంగా ఈ కార్యక్రమం సాగిపోయింది ఈ కార్యక్రమమునికి ముఖ్యఅతిథిగా ఇర్విన్ డాక్టర్ రఘు రాం నాయక్ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరిపించారు.

# అర్హులకు అందని రుణమాఫీ!

**రైతేరాజు ప్రభుత్వంలో సత్వరచర్యలకు రైతుల వినతి**

**నవాబుపేట డిసెంబర్ 26,ప్రభాతవార్త :** ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామి మేరకు కొంత ఆలస్యమైనా మూ డు విడతలుగా పంట రుణ మాఫీ చేయడం పట్ల సర్వ త్ర హర్షం వ్యక్తమవుతోంది. రెండు లక్షల రూపాయల వరకు ఉన్న పంట రుణమాఫీని ప్రభుత్వం ఇటీవల మాఫీ చేసిన విషయం విధితమే. ముందుగా 50 వేల రూపాయలు, లక్ష రూపాయల వరకు, చివరి విడత రెండు లక్షల రూపాయల వరకు ప్రభుత్వం పంట రుణ మాఫీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 22,22,067 మంది రైతులకు 17.870 కోట్ల రూపాయల రుణమాఫీ చేసిం ది. అయితే రెండు లక్షల రూపాయలకు పైబడిన పంట రుణం ఉన్న కొందరికీ, వివిధ కారణాలతో అంతకంటే తక్కువ పంట రుణం ఉన్న వారికీ మాఫీ కాలేదు. ఈ విషయంలో సంబంధిత అధికారుల వద్ద కూడా సరైనా సమాదానం లభించడం లేదని రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందుతున్నారు. రెండు బ్యాంకుల్లో పంట రు ణం ఉండి అవి రెండు లక్షల రూపాయలపైబడి రుణం ఉన్న వారికీ మాఫీ కాలేదని ఈ విషయంలో అధికారుల నుండి సరైనా స్పష్టత రావాలని ప్రభుత్వం స్పందించి వారికీ కూడా రుణమాఫీ చేయాలని కోరుతున్నారు. అయితే పూర్తి రుణమాఫీ జరగలేదని చెప్పడానికి మూ డు విడతలుగా మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో కావాల్సి న మొత్తం రుణమాఫీని ఉదహారణగా చెప్పవచ్చు. ఈ బ్యాంకులో మొత్తం రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ కావాల్సి న వారు మొత్తం 1531 మంది రైతులకు 11.82.15.490 కోట్ల రూపాయల రుణమాఫీ కావాల్సి ఉండగా మూడు విడత ల్లో మొదటి విడత 394 మంది రైతులకు 1.62. 66.231 కోట్ల రూపాయలు పంట రుణమాఫీ జరిగిం ది. రెండవ విడత 194 మందికి 1.59.96. 558 కోట్ల రూపాయల రుణమాఫీ జరిగింది. మూడవ విడత 163 మంది రైతులకు గాను 1.65.37.789 కోట్ల రూపా యల రుణమాఫీ జరిగింది. మొత్తం 751 మంది రైతులకు 6.94.49.12 కోట్ల రూపాయలు రుణమాఫీ కాగా 780 మంది రైతులకు 4.88.578 కోట్ల రూపా యల పంట రుణమాఫీ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో అర్హులైన రైతులకు రుణ మాఫీ కాలేదు. దీంతో రుణమాఫీ కానీ రైతులు ఆందో ళన చెందుతున్నారు. మిగిలిన రైతులకు రుణమాఫీ ఎప్పుడు జరుగు తోందోనని. ఎందకు రుణమాఫీ కాలేదనే విష యం సంబంధిత అధికారులకు కూడా అంతు చిక్కని దిగా మారింది. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇచ్చి పంట రుణమాఫీపై ఏర్పడిన సందిగ్ధతను తొలగించా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.


రుణమాఫీ ప్రకటనతో మిఠాయి తినిపించుకుటున్న నాయకులు (ఫైల్)

**రుణ మాఫీ రాలేదు: చిట్టిగిద్ద అయ్యళ్ళ చంద్రయ్య**

ప్రభుత్వం నాలుగు విడతలుగా రైతులకు ప్రభుత్వం చేసిన రుణమాఫీ నాకు కాలేదు. స్థానిక పీఏసీఎస్‌లో 90 వేల రూపాయలు పంట రుణం పొందాను ప్రస్తు తం వడ్డీతో కలిపి 1.42.117 రూపాయలు ఉంది. ప్రభుత్వం రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని తెలిసి సంబంధిత బ్యాంకుకు వెళ్ళి అధికా రులను సంప్రదించాను వారు రుణమాఫీ కాలేదని చెప్పా రు. ప్రాసెస్‌లో ఉందని చెప్పారు. త్వరగతిన రుణమాఫీ చేయాలి.

**విధిగా రుణమాఫీ చేయాలి: గేటువనంపల్లి మాజీ సర్పంచ్ రత్నం**

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రకారం పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి. రైతులు ప్రభుత్వంపై పూర్తి నమ్మ కంతో ఉన్నారు. ప్రభుత్వం విధిగా రుణమాఫీ చేయాలి. ఇప్పటికే రైతులు ఈ విషయంలో ఇబ్బందులకు గురవు తున్నారు. రుణమాఫీ జరుగుతుందని నమ్మకంతో ఉన్నా రు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా వెంటనే రుణ మాఫీ చేయాలి. ఇప్పటికే కాలాతీతమైయింది. మాఫీ జరుగుతోందని రుణాలు చెల్లించకుండా వడ్డీ బారం మోస్తున్నారు. త్వరగతిన రుణమాఫీ చేయాలి.

## పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం

### కారు, లారీ ఢీకొని ఆరుగురికి గాయాలు

### ఓ మహిళ పరిస్థితి విషమం, హైదరాబాద్‌కు తరలింపు

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** పెళ్లికి వెళ్లి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, లారీ ఢీకొని ఆరుగురు గాయాలపాలయ్యారు. ఓ మహిళ పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్‌కు తరలించారు. ఈ సంఘ టన గురువారం తాండూరు మండలం అంతారం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూరు పట్టణం వివాజీచౌక్ ప్రాంతంలో నివాసముంటున్న శ్రీనివాస్, తన చెల్లెలు అనిత, మరదలు అశ్విని, అత్త బాలమణి, తమ్ముని కూతుళ్ల సమీక్ష, షణ్ముఖప్రియలతో కలిసి జహీరాబాద్‌లో జరిగిన బంధువుల పెళ్లికి కారులో వెళ్లారు. పెళ్లి అనంతరం తాండూరుకు తిరిగి వస్తుండగా.. తాండూరు మండలం అంతారం సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఆరుగురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా నుజ్జునుజ్జయ్యింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ చెల్లెలు అనిత తలకు తీవ్రగాయాలై పరిస్తితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

త్యాగాల..పోరాటాల చరిత్ర సిపిఐదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో గురు వారం సీపీఐ 100వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాటం చేసేదే కమ్యూనిస్టులేనన్నారు. ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తునే ఉంటామని చెప్పారు. 1925 డిసెంబరు 26న ఆవిర్భవించిన సీపీఐ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. భూమి, భుక్తి, శ్రామిక వర్గాల విముక్తి కోసం రజాకార్లతో రణం చేసి దున్నేవాడికే భూ నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత సీపీఐకి ఉందన్నారు. గత చరిత్ర స్ఫూర్తితో భవిష్యత్ తరాల కోసం ఎర్రజెండా పట్టుకుని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, గజభీంకర్ బన్సీలాల్, పిట్ల మల్లేశం, హరిఫ్, బెక్కంటి సంపత్, కర్నాల చంద్రం, జేరిపోతుల జనార్ధన్, బిక్షపతి, వేల్పుల ప్రసన్నకుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వర్గాల అభ్యున్నతి కోసం సిపిఐ ఆవిర్భావం

### రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు బట్టు దయానందరెడ్డి

**జగదేవ్‌పూర్, డిసెంబరు 26 (ప్రభాతవార్త):** భారతదేశంలోని పేద వర్గాల అభ్యున్నతి కోసమే సిపిఐ ఆవిర్భవించిందని ఆ పార్టీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యుడు బట్టు దయానందరెడ్డి అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భ వించి వంద సంవత్సరాలు కావడంతో గురువారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలోని ఆరుట్ల భవనం ఎదుట పార్టీ జెండాను ఎగురవేయడంతోపాటు భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు.కార్య క్రమంలో పార్టీ మండల కార్యదర్శి నర్సింహారెడ్డి, సిపిఐ గ్రామ కార్యదర్శి బిక్షపతి, పిఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, లింగం, కరుణాకర్‌రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.



## జంగయ్యకు ఘన నివాళి

**తలకొండపల్లి డిసెంబర్ 26 ప్రభాత వార్త** కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండల మాజీ ఎంపీపీ సిఎల్. శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానో పాధ్యాయులు జంగయ్య దశదిన కర్మ సందర్భంగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్,ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ షాదనగర్ మున్సిపల్ చైర్మెన్ నరేందర్,మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ,మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు దశరథ్ నాయక్, పత్యనాయక్, కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి, శ్రీనివాస మూర్తి, జడ్పీ కో ఆప్షన్ మూజీబూర్ రహేమాన్, సీనియర్ నాయకుడు దశరథ్ నాయక్ వివిధ మండలాల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా కంటి ఆపరేషన్లు


కంటి ఆపరేషన్‌లు చేయించుకున్నవారిని కలిసిన రాజ్‌కుమార్

**తాండూరు, డిసెంబరు 26, ప్రభాతవార్త :** తాండూరులో ఈ నెల 23న గ్లోబల్ యువతరం ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ నేతృత్వంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. ఇందులో సుమారు 460మందికి కంటి పరీక్షలు చేశారు. 29మందిని కంటి శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకువెళ్లారు. విజయవంతంగా శస్త్ర చికిత్స చేయించుకొని కొత్త కంటి చపుతో గురువారం వారు తాండూరుకు చేరుకోవడంతో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్ వారిని కలిసి యోగక్షేమాలు తెలుసుకోని దగ్గరుండి వారిని క్షేమంగా ఇళ్లకు పంపించారు. ఆయన వెంట గ్లోబల్ యువతరం ఫౌండేషన్ అధ్యక్షులు విజయేందర్, ప్రేమ్‌కుమార్, అరుణ్‌రాజ్, వెంకటేష్, శివకుమార్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో సిపిఐ భారీ ర్యాలీ

**నర్సాపూర్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా గురు వారం నర్సాపూర్ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్ ఆధ్వర్యంలో సంబరాలను వైభవోపేతంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ కార్యాలయం నుంచి బస్టాండ్ రోడ్డు మీదుగా అంబే ద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.నర్సాపూర్ నియోజకవర్గం లో దివంగత కామ్రేడ్ నేత మాజీ ఎమ్మెల్యే చిలుముల విఠల్ రెడ్డి ఎమ్మెల్యేగా ఐదు పర్యాయాలు గెలుపొంది ఎన్నో భూ పోరాటాలు చేసి పేదలకు పంచి పెట్టాడని గుర్తుచేశారు. పార్టీ మండల కార్యదర్శి రాజాగౌడ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐ సాతెల్లి సాయికుమార్ మృతి

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** కామారెడ్డి జిల్లా బిక్కనూరు ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కొల్చారం గ్రామానికి చెందిన సాతెల్లి సాయి కుమార్ మృతదేహం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో లభ్యమైంది. దీంతో సాయికుమార్ స్వగ్రామం కొల్చారంలో విషాదఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు ప్రతి ఒక్కరినీ కంట తడిపెట్టించాయి. క్రమ శిక్షణకు మారుపేరుగా ఉండే సాయికుమార్ మృతిని కుటుంబ సభ్యులు, సన్నిహితులు, గ్రామస్థులు జీర్ణించుకోలేకపోతున్నారు. చిన్న వయస్సులోనే ఎస్ఐగా బాధ్యతలు చేపట్టి గ్రామస్థుల మన్ననలు పొందిన సాయికుమార్ అర్థాంతరంగా తనువు చలించడంతో కుటుంబీకులు, స్థానికులు, స్నేహితులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. సాయి కుమార్ మృతి పై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఎస్ఐ సాయికుమార్‌తోపాటు బీబీపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్ శృతి, అలాగే సొసైటీ కంప్యూర్ ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలు లభ్యం అయ్యాయి. మృతుడు ఎస్ఐ సాయికుమార్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. అంత్యక్రియలు స్వగ్రామమైన కొల్చారంలో నిర్వహించారు.

## విద్యుదాఘాతంతో ఇద్దరు యువకులు మృతి

**కొల్చారం, డిసెంబరు 26 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు యువకులు మృతిచెందిన సంఘటన కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకా రం... కిష్టాపూర్ గ్రామానికి చెందిన అక్కెం నవీన్, పసుల ప్రసాద్ ముఖ్య మంత్రి మెదక్‌జిల్లా పర్యటన సందర్భంగా కిష్టాపూర్‌వద్ద ఏర్పాటుచేసిన సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీని తీసుకెళ్లడానికి వెళ్లారు. ఫ్లెక్సీ సంబంధించిన ఇనుప కడ్డీ లను తీసే క్రమంలో అక్కడఉన్న విద్యుత్ తీగలకు తగిలి ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. దీంతో కిష్టాపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాల వద్ద కుటుంబ సభ్యుల రోదనలు అందరినీ కంటతడి పెట్టిం చాయి. సంఘటన స్థలానికి ఎస్ఐ మహమ్మద్‌గౌస్ చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


**PUBLIC NOTICE**

The general public are hereby informed that **Smt. Machannagari Sunitha, W/o. Sri. M. Vijaya Reddy,** has approached M/s Shriram Finance Ltd. Himayathnagar Branch, Hyderabad for depositing his title deeds vide Registered Sale Deeds Vide Doc. Nos. 1172 of 2021, Dated : 10-02-2021 & 1197 of 2021, Dt: 12-02-2021 by way of equitable mortgage in respect of schedule property for securing their future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to **Smt. Machannagari Sunitha, W/o. Sri. M. Vijaya Reddy** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**
**SCHEDULE-A (1172 of 2021)**

All that the Dilapidated House No.1-57, (Assessment No.120), admeasuring an area of 142.0 Sq.Yds., or equivalent to 118.71 Sq.Mts., covered under gramkantam, Situated at Bommaraspet Village and Grampanchayat, Shamirpet Mandal, Sub-Dist Shamirpet, Medchal-Malkajigiri District, Telangana State and bounded by: - North : C.C. Road, South : House of Yadaram Rani, East : C.C. Road, West : House of M. Dharma Reddy & Yadaram Rani

**SCHEDULE-A (1197 of 2021)**

All that the Dilapidated House No.1-56, (Assessment No.119), admeasuring an area of 131.0 Sq.Yds., or equivalent to 109.751 Sq.Mts., covered under gramakantam, Situated at Bommaraspet Village and Grampanchayat, Shamirpet Mandal, Sub-Dist Shamirpet, Medchal-Malkajigiri District, Telangana State and bounded by: - North : House of Yadaram Bhashamma, South : House of M. Pushpamma, East C.C. Road, West : House of M. Dharma Reddy.

**For Nomos Vistas, The Lawyers,**
**Govardhan Venu**
**Advocate & CEO**
# Shiva Shakti, H.No. 8-2-684/3, Plot No.80, Road No.12, Near GHMC Ward Office, Ministers Colony, Banjara Green Colony, Hyderabad, Telangana 500034, **Mob: - +91-9849091266**

## సంస్కృతి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా హరిప్రసాద్‌రావు

**ముగ్గురు సభ్యుల పదవీ ప్రమాణం**



సంస్కృతి టౌన్‌షిప్‌ప్లాట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షుడిగా హరిప్రసాద్‌రావు సభ్యులతో కలిసి పదవీ ప్రమాణం చేసిన దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 26, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బి. హరిప్రసాద్‌రావు గురువారం పదవీ ప్రమాణం చేశారు. అధ్యక్షుడితో పాటు మరో ముగ్గురు సభ్యుల చేత ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సాయి కుమార్ సభ్యుల చేత అసోసియేషన్ కార్యాలయం బయట ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన 8 మంది పదవీ ప్రమాణం చేయలేదు. ఎన్నికల ఓట్ల లెక్కింపులో అవకతవకలు జరిగాయని కార్యాలయం బయట నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఒక్క ఓటుతేడాతోఅధ్యక్షపదవికి పోటీచేసి ఓడిపోయినభరత్ తన మద్దతు దారులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఓ సందర్భంలో అధ్యక్షుడిగా ప్రమాణం స్వీకారం చేసిన హరిప్రసాద్‌రావు తన సభ్యులతో కలిసి కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా భరత్ వర్గీయులు అడ్డుకున్నారు. ఇరు వర్గాలు ఒకరినొకరు తోసుకున్నారు. కార్యాలయంలోకి ఎవరు వెళ్లొద్దని తాళం వేశారు. అంతకు ముందు అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన బి. హరిప్రసాద్‌తో పాటు సభ్యులుగా ఎన్నికైన సరిత, ప్రగతి, ప్రతిభల చేత పదవీ ప్రమాణం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన సాయికుమార్ చేయించారు. అనంతరం హరిప్రసాద్ వర్గీయులు సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు.

**సంస్కృతి టౌన్‌షిప్‌కాలనీ అభివృద్ధికి కృషిచేస్తా:** అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు పదవీ ప్రమాణం చేసిన అనంతరం అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. కాలనీలో కొన్ని అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేస్తానని అన్నారు. కాలనీ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. తనకు మద్దతు తెలిపిన గెలిపించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్లు



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడుచౌదరిగూడ, డిసెంబరు26, (ప్రభాతవార్త):** అర్హులైన లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. ఇదివరకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వంట గ్యాస్‌లో రాయితి, ఉచిత విద్యుత్ సరఫర రైతులకు రుణమాఫి, రైతుబరోసా, తదిరత పథకాలను అమలు చేసినట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని నూతన పథకాలు ప్రవేశ పెట్ట నున్నట్లు ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతీష్టాత్మకంగ నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటి సభ్యులు విధిగా పాల్గొనాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. కమిటి సభ్యులు పేరుకు మాత్రమే ఉన్నారని సర్వేలో ఎక్కడ పాల్గొనడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటి సభ్యులు పేరుకు మాత్రమె ఉండరాదని పని చేసి చూపించాలని ఆయన పేర్కొన్నారు.

**పంచాయితీ కార్యదర్శి పనితీరు మార్చుకోవాలి**

చౌదరిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న పంచాయితీ కార్యదర్శి పండురంగంగౌడ్ తమ పనితీరును మార్చుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న సందర్భంగా లబ్ధిదారులు తమ వద్దకు ఏ అధికారి రాలేదని ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సంబందిత అధికారులు నిర్లక్షం చేయడం సరికాదని ఆయన పెర్కొన్నారు. విధి నిర్వహనలో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## శంకర్ పల్లిలో సిపిఐ జెండావిష్కరణ



సిపిఐ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి

**శంకర్ పల్లి, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సిపిఐ 100 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా శంకర్ పల్లి మండల కేంద్రంతోపాటు మండలంలోని రావులపల్లి చౌరస్తాలో సిపిఐ జెండాను ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్పల్లి మండల కార్యదర్శి పి సుధీర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు కార్మిక వ్యతిరేక విధానాలవల్ల రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. 100 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ అని సీపీఎం అని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం నిరంతరం పోరాటం చేసే అనేక త్యాగాలు చేసిన పార్టీ అని కొనియాడారు. ఇండ్ల స్థలాలు, పింఛన్లకోసం భూమి కోసం సామాజిక న్యాయం సమాన హక్కుల కోసం సుదీర్ఘకాలం పోరాటం చేసి తెలంగాణ సాయుధ పోరాటం ధారా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచి 4000 గ్రామాలను వెట్టిచాకి నుంచి విముక్తి చేయించిన ఘనత సీపీఎం సొంతమన్నారు. నైజాంతో పోరాటం చేసి నాలుగు వేల మందిని బలిదానం చేసిన పార్టీని అని రానున్న కాలం దేశ సమగ్ర కోసం బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కౌన్సిల్ సభ్యుడు ఎం సుధాకర్ గౌడ్, బికెఎం జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వడ్ల మంజుల, సిపిఐ నాయకులు నాని, చంద్రయ్య, యాదమ్మ, జయమ్మ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దోపిడీ రాజ్యాన్ని అంతం చేద్దాం

**షాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** పోరాటాల ద్వారా ఎర్రజెండాను కాపాడుకొని, దోపిడి రాజ్యాన్ని అంతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. మండల పరిధిలోని కుర్వగూడలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర క్రియాశీలకమైనదన్నారు. నిరుపేదల పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ వాలీబాల్ టోర్నమెంట్

**యాచారం డిసెంబరు26 ప్రభాతవార్త:** యువత క్రీడలలోపాల్గొని నైపుణ్యాన్ని పెంపొందించుకొని శారీరక మానసిక మృతి చెందాలని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు గురువారం తెలిపారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆకలిమైలారం గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. వాలీబాల్ టోర్నమెంట్లో మొదటి బహుమతి రెండోబహుమతి సీఐకృష్ణంరాజుచేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ.. యువత క్రీడల్లో పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాల్లో ముఖ్యంగా పోలీస్ శాఖలు అర్హత సాధించడానికి సహాయపడుతుందని అన్నారు. క్రీడలు శారీరక మానసిక దారుఢ్యం పెంపొందిస్తాయని గుర్తు చేశారు. యువత చెడు వ్యసనాలకు పోకుండా వృత్తిపరమైన శిక్షణ పొంది నైపుణ్యంతో ఉద్యోగం సాధించాలని సూచన చేశారు.కార్యక్రమంలో ఎస్సై తేజం రెడ్డి, పోలీస్ సిబ్బంది, యువత తదితరులు పాల్గొన్నారు. ఫోటో2 బహుమతుల ప్రధానం చేస్తున్న సిఐ కృష్ణంరాజు, యువజన సంఘాల నాయకులు.



బహుమతుల ప్రధానం చేస్తున్న సిఐ కృష్ణంరాజు యువజన సంఘాల నాయకులు

# కార్మిక వర్గ పోరాటాలు భవిష్యత్తు కర్తవ్యాలు :పానుగంటి పర్వతాలు



ఎఐటియూసి జిల్లా ప్రధాన రాష్ట్ర సదస్సులో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

**షాద్‌నగర్, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేడు జరిగిన కార్మిక వర్గ పోరాటాలు భవిష్యత్తు కర్తవ్యాలు అనే అంశంపై జరిగిమాట్లాడారు. కార్మికవర్గం నేడు తీవ్రమైన సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొంటుందని, వీటి నుండి కార్మిక వర్గం బయటపడాలంటే బలమైన కార్మిక ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు.

భారత గడ్డపై కమ్యూనిస్టు పార్టీకి వందేళ్ల చరిత్ర ఉందని, 1925 డిసెంబర్ 26న భారత నేలపై ఆవిర్భవించిన ఎర్రజెండా గత 99 సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తూ కార్మికవర్గం, కష్టజీవుల తరుపున అధికారంఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన ఉండి పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని కొనియాడారు.

అధికారం కోసం పాకులాడే పార్టీలు దేశంలో చాలా ఉన్నాయని, కానీ కమ్యూనిస్టు పార్టీ అలా కాదని, కష్టాలు వచ్చాయని, అధికారంలో లేమని ఈ రాజ్యం పెట్టే హింసలకు, దౌర్జన్యాలకు భయపడలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న ఈ తరుణంలో కార్మికవర్గ పోరాటాలు,ఉద్యమాలుసమరశీలంగా నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎస్.మల్లేష్, జైపాల్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కె.నర్సింహ్మారెడ్డి, గడ్డం జంగయ్య, నర్రగిరి బాబురావు, పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసమే కళాశాల నిర్మాణం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి రూ.51 వేల విరాళం**

**షాద్‌నగర్, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :** ప్రభుత్వ కళాశాల భవనాన్ని అత్యాధునికంగా తీర్చిదిద్దితే ఈ నియోజకవర్గంలో మన పిల్లలు ఎంతో విద్యాభివృద్ధి సాధిస్తారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని కొత్తూరు మండలం ఎస్బీ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు లింగారం సురేష్ గౌడ్ రూ.51 వేలను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల భవనం కోసం ఎంతో మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు అన్ని వర్గాల వారు తమకు తోచినంత సాయం చేయడం గొప్ప విషయమని అన్నారు. ఈ కళాశాల ఒక్కరు కట్టేకంటే అందరు కలిసి ఒక్క రూపాయి విరాళం ఇచ్చినా అందరికీ బాధ్యత ఉంటుందన్నారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని, మారుమూల ప్రాంతాల్లో విద్యా శక్తి ఉన్న నిరుపేదలకు మంచి విద్యను అందించేందుకు తన తాపత్రయం అని అన్నారు. సమాజంలో ఏది చేసినా చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలన్నారు.



ఎమ్మెల్యే శంకర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న దాత సురేష్ గౌడ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ దాత సురేష్ గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సురేష్ గౌడ్ ఎమ్మెల్యే శంకర్‌కు పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు.ఈ కార్యక్రమంలో చెంది తిరుపతిరెడ్డి, అంబటి ప్రభాకర్,పాటిగడ్డఅఖిల్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులుపాల్గొన్నారు.

## ఆప్యాయంగా పలకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు స్వాగతం పలుకుతున్న బిజెపి నేతలు

**షాద్‌నగర్, డిసెంబరు 26 (ప్రభాతవార్త) :** శ్రీ వర్ధనా.. ఎలా ఉన్నావ్.. అంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక నేత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని 44వ నెంబర్ జాతీయ బైపాస్ రహదారి కేశంపేట చౌరస్తా వద్ద నారాయణ పేట పర్యటనకు వెళ్తూ నియోజకవర్గ కేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన కీలక విషయాలను అడిగి తెలుసుకున్నారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, పదాధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రి స్థాయి వరకు బండి సంజయ్ ఎంతో కష్టపడి ఎదిగారని పార్టీలో నిబద్ధతగా, చిత్తశుద్ధితో పనిచేసే వారికి భవిష్యత్తు బంగారుమంగా ఉంటుందని అన్నారు. తెలంగాణలో బీజేపీ ఎంతో పటిష్టంగా నిలదొక్కుకునేందుకు బండి సంజయ్ అధ్యక్షుడిగా చేసిన సేవలు మరువలేనివని, కార్యకర్తలను ఏకతాటిపై నడిపించి తెలంగాణలో ఒక సంచలనం సృష్టించిన నేతగా పేరు ఉందని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బండి సంజయ్‌కు స్వాగతం పలికిన వారిలో పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్, నాయకులు వంశీకృష్ణ, మాజీ జడ్పీటీసీ సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామె భీంభరత్**

**షాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుదామని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగరగూడ పిఎస్ఆర్ గార్డెన్‌లో కార్యకర్తల సమావేశం ఒనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కష్టపడి పనిచేసని ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. రాబోయేరోజుల్లో వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశముందని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ నెల 28న సర్దార్‌నగర్ ఏఎంసీ పాలకవర్గం ప్రమాణస్వీకారంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మాజీ పిసిసి కార్యదర్శి రాంరెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షుడు మాణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, నర్సింలు, ఏఎంసీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు పిసరి వెంకట్‌రెడ్డి, తమ్ములి రవీందర్, అక్తర్‌పాషా, అస్మత్ పాషా, రవీందర్‌రెడ్డి, చెన్నయ్య, రాంరెడ్డి, అశ్వక్‌అలీ, జోగు వెంకటయ్య, మాణిక్యం, సత్యనారాయణ, చలం పంతులు, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృ ద్ధికి కృషిచేస్తా

**ఎమ్మెల్యే కాలె యాదయ్య**

**షాబాద్, డిసెంబరు 26 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూ, పామెనగ్రామాల మధ్యఉన్న ఈసి వాగుపై రూ.5కోట్లతో నిర్మించిన బ్రిడ్జిని ఈ నెల 28న ప్రారంభిస్తామన్నారు. అలాగే ఏట్లఎర్రవల్లి, తిమ్మారెడ్డిగూడ గ్రామాల మధ్యన ఉన్న ఈసీ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క, తుమ్మల నాగేశ్వర్‌రావుల చేతుల మీదుగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం

**కడ్తాల్, డిసెంబరు 26, ప్రభాతవార్త :** ధ్యానంతో సకల సమస్యలకు పరిష్కారం. ప్రతి ఒక్కరూ శాఖాహార ప్రియులై ప్రతి రోజూ ధ్యానం చేయాలని ప్రపంచ ధ్యాన గురువు కీర్తిశేషులు బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ కుమార్తె పరణిత పత్రీ అన్నారు. కడ్తాల్ మండలం అన్మాస్ పల్లి గ్రామ సమీపంలో కైలాస పూరి మహేశ్వరం మహ పిరమిడ్ ప్రాంగణంలో ధ్యాన మహాయాగం మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో గురువారం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు నిర్వహించినపాతకాల సంగీతధ్యానంలో పలువురు వక్తలు ప్రసంగించారు.

ఈ సందర్భంగా పత్రీజీ కూతురు పరిణిత పత్రీ మాట్లాడుతూ పత్రీజీ అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. సంసారంలోనే మనం జ్ఞానోదయం పొందుతారని, పత్రీజీ చెప్పేవారని గుర్తుచేసారు. సంసారం నుంచి ఆత్మజ్ఞానం వస్తుందని తెలియజేసారు,

అహింసా పరమోధర్మః అనేది బుద్ధుడు ఇచ్చిన సూత్రమని అన్నింటికన్నా ఉన్నతమైన ధర్మం అహింసాధర్మమని తెలియజేసారు.అందరూ అహింసాతత్వంతో ఉండాలని, మనతో మనం కరుణతో ఉండాలని వివరించారు. అలాగే ఇతరులతో, మనకుటుంబ సభ్యులతో కూడా అహింసాతత్వంతో ఉండాలని సూచించారు. పిరమిడ్‌మాస్టరంటేనే ధ్యాని,



మహా పిరమిడ్ ప్రాంగణంలో ధ్యాన మహాయాగం మహోత్సవాలు

శాకాహారి,అహింసావాది అని తెలియ జేసారు.అనంతరం కళాకారులు చేసిన నిత్య ప్రదర్శన సాంస్క ృతిక కార్యక్రమాలు, ధ్యానులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, హనుమంతరాజు,నిర్మలాదేవి, సాంబ శివరావు, శ్రీరామ్‌గోపాల్, రాంబాబు, బాలకృష్ణ,లక్ష్మి,మాధవి, దామోదర్,సాగర్, మహేందర్‌రెడ్డి, పిరమిడ్‌మాస్టర్స్, పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కల్గిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలి హరిప్రసాద్

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 26, ప్రభాత వార్త:** సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్ ఓనర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తనను తనపై పోటీచేసి ఓడిపోయిన భరత్ వర్గీయులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తన విధులను ఆటంకపరుస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హరిప్రసాద్‌రావు పోచారం ఐటీ కారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. టౌన్‌షిప్‌లో ఈ నెల 22 వ తేదిన అసోసియేషన్ కార్యవర్గానికి ఓంటింగ్ పద్దతి ద్వారా ఎన్నికలు జరిగాయి. అదేరోజు ఓట్ల లెక్కింపు జరిపి ఎన్నికల ఫలితాలు వెల్లడించారు. ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఫిర్యాదుదారుడు హరిప్రసాద్‌రావుతో పాటు మరో 13 మంది సభ్యులు ఎన్నికయ్యారు. కాగా సభ్యుల పదవి ప్రమాణం గురువారం జరిగేందుకు ఏర్పాట్లు జరుగగా అసోసియేషన్ కార్యాలయం వద్ద హరిప్రసాద్ వర్గీయులతో పాటు అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిఓడిపోయిన భరత్ వర్గీయులు పోటాపోటీగా ఉన్నారు. అసోసియేషన్ కార్యాలయం లోపల జరగాల్సిన సభ్యుల ప్రమాణ స్వీకారం భరత్ వర్గీయులు కార్యాలయం వద్ద ఉండగా హరిప్రసాద్ వర్గీయులు కార్యాలయం బయట ఉండి ఎన్నికల అధికారి సాయికుమార్ చేత పదవీ ప్రమాణం స్వీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడిగా పదవీ ప్రమాణం చేసిన హరిప్రసాద్‌రావు కార్యాలయం లోపలికి వేళ్లేందుకు యత్నించగా భరత్ వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్యన తోపులాట జరిగింది. ఒకరినొకరు తోసుకోవటంతో పాటు దూషణలకు దిగారు. ఈ విషయమై తన విధులకు భరత్ వర్గీయులు అటంకం కల్గిస్తున్నారని తనపై దాడికి యత్నించారని అట్టివారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ హరిప్రసాద్‌రావు పోచారం ఐటీకారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సీఎం సహాయనిధి పథకం ద్వారా రోగులకు ఆర్థికసాయం అందుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్‌కు చెందిన కందకట్ల నరసింహారెడ్డికి గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన అందజేశారు. నరసింహారెడ్డి అనారోగ్యానికి గురి కాగా ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు. బిల్లు అధికంగా కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ కింద రూ.60,000లు మంజూరుకావడంతో వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త ముల్లి పావని జంగయ్యయాదవ్, కాంగ్రెస్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు సిరాజుద్దిన్, కందకట్ల బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కళ్యాణ వేదికకు ఎంపి ప్రారంభోత్సవం

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవస్థానంలో నిర్మించిన విఘ్నవినాయక ఉచిత కళ్యాణ వేదికను మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త కంట్లం గౌరీశంకర్ రూ.5 లక్షలు, దాతలు ఇచ్చిన రూ.15 లక్షలతో ఉచిత కళ్యాణ వేదికను నిర్మించారు. ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్యఅతిధిగా విచ్చేయగా ఆయనకు నాయకులు, అర్చకులు స్వాగతం పలికారు. ఎంపీ ఆలయంలో మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణ వేదిక శిలాఫలకాన్ని ఎంపీ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించి ప్రారంభించి అందుబాటులోకి తెచ్చారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో పోచారం మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, మాజీ వార్డుసభ్యులు ఉదారి సత్యనారాయణ, ఎదులాబాద్ రైతు సంఘం ఉపాధ్యక్షులు కె.ప్రభాకర్‌చారీ, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి ఫీడర్ నిర్వహణ పనుల కారణంగా శుక్రవార కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని విద్యుత్ ఏఈ బి.యశ వ్వంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్ఎఫ్‌సీనగర్ 11 కెవిఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఘట్‌కేసర్ మున్సిపల్ బుగ్గానగర్, అంబేద్కర్‌నగర్, గట్టుమైసమ్మ దేవాలయ కమాన్ ప్రాంతాల్లో 4 గంటల పాటు విద్యుత్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## పేదలకు సహాయ సహకారాలు అందించాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సాయ ం కోరే ప్రతిఒక్కరికి ప్రేమ, కరుణ, దయతో సహకారాలు అందిస్తూ సత్యమార్గాన్ని ఆచరించడంతోనే జీవితానికి సార్థకత ఉంటుందని ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ అన్నారు.ఘట్‌కేసర్‌మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని చర్చీలో దార్ల విజయ్ ఎలిజిమెత్ ప్రేమహస్తం ప్రార్ధణ మందిరం, నాతారి రిబికా సురేశ్ మేరిత్ ప్రార్థణ మందిరాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ప్రేమహస్తం పౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులకు దుస్తులను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. చర్చిలో ఫాస్టర్లు ఏసు ప్రభువు భోదనలను వినిపించి ప్రత్యేక సాముహిక ప్రార్ధణలు జరిపారు. ఏసుక్రీస్తు కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు.కార్యక్రమంలో మతపెద్దలు, ఫాస్టర్లు కళ్యాకుమారీ, పుష్పలత పాల్గొన్నారు.

## సన్‌రైజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హోమియోపతి శిబిరం

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న పేదలను ఆదుకునేందుకు సహకరిస్తున్న సైన్‌రైజ్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు పి.నర్సింహ్మారావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో సన్‌రైజ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కమ్యూనిటీహాలులో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ విచ్చేసి ప్రారంభించారు. తెలంగాణ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు నర్సింహ్మారావు వచ్చి శిబిరాన్ని సందర్శించారు. హోమియోపతి మందులతో ఏలాంటి దుష్ప్రభావాలు ఉండవని రోగాలు నయమవుతాయని ఆమె తెలిపారు. ప్రతి నెల మొదటి శనివారం ఇక్కడ హోమియోపతి చికిత్స అందిస్తారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైరల్ ఇన్‌ఫెక్షన్ వంటి వ్యాధులు హోమియోపతిలో వేగవంతమైన రికవరీ ఉంటుందని తెలిపారు. ట్రస్ట్ ద్వారా పేదలకు ఆర్థిక సాయం, విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేస్తున్నారని దాతలు ముందుకు వచ్చి ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు తమ వంతు తోడ్పాటును అందించాలని కోరారు. ఈసందర్భంగా కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ తన వంతు సాయంగా ఐదు వేయిల రుపాయలను విరాళంగా అందించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, ట్రస్టు అధ్యక్షులు వై.సుందర్‌రావు, ప్రధానకార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, సభ్యులు బత్తిని సోమయ్య, ఆల్వా వీరారెడ్డి, బంగారు బాబు, దేవానంద్, అయిలయ్య, లింగస్వామి, సోమయ్య, సత్యం, జివివి.ఆనంద్, రుక్మిణి, నాయకులు నాగరాజు, సాయిచరణ్‌రెడ్డి, సంజీవరెడ్డి, యాదగిరిరావు, యాదయ్య పాల్గొన్నారు.

## సామాజిక సేవతోనే రాజకీయాల్లో గుర్తింపు: ఎంపి

**ఘట్‌కేసర్, డిసెంబరు 26, ప్రభాతవార్త:** సమాజ హితం కోసం ప్రతిఒక్కరూ పనిచేయాలని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో పెరిక సంఘంలో జరిగిన మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అటల్‌జీకి నివాళులు అర్పించారు. రామోజీ ట్రోఫి పేరుతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేత జట్టుకు ఎంపీ చేతుల మీదుగా నగదు బహుమతి, జ్ఞాపికలను అందజేశారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న నాయకులను రామోజీ శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు-మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు గుండ్ల అంజనేయులు, కౌన్సిలర్ గొంగళ్ల మహేశ్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ వైఎస్ ఎంపిపి అచ్చిన నర్సింహ్మా, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాల్వేరు రఘు, జిల్లా ఓబీసీ మోర్చ నాయకులు ఎదుగని శ్రీరాములు, రాజారమేశ్, మాజీ వార్డుసభ్యులు బింగి యుగందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజ



అయ్యప్ప స్వామి ఆలయంలో స్వాములు నిర్వహిస్తున్న హోమం

**మేడ్చల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త నందారెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం గణపతి హోమం నిర్వహించి, స్వామి వారికి అభిషేకాలు చేపట్టి మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణంలో స్వామి వాని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి పంతులు, రాజేశ్వర్ గురుస్వామి, స్వామి, అనిల్ గురు స్వాములు, అయ్యప్ప మాలదారకులు, భక్తులు పాల్గొన్నారు.